# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 298 | బుధవారం, 07 అక్టోబర్ 2026





# ఓట్ల పరిరక్షణే ధ్యేయం

## ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, టీపీసీసీ ఇన్‌చార్జ్ సచిన్ సావంత్

## జనగామలో ఇండియా కూటమి భారీ ర్యాలీ

దేశంలో ప్రజాస్వామ్యాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని ఇండియా కూటమి (INDIA Alliance) నాయకులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా చేపట్టిన “Save Democracy Week – Vote Bachao, Desh Bachao” కార్యక్రమంలో భాగంగా మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రదర్శన స్థానిక జనగామ రైల్వే స్టేషన్ వద్ద ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా సాగుతూ బస్టాండ్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ఉత్సాహంగా సాగింది. - మన చౌరాస్తా, జనగామ

2లో..

## అభివృద్ధికి ఆకర్శితులైన వస్తున్నరు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

3 లో





## ఆయమ్మ.. ఆరోగ్యంపై ఆరా..!

జనగామ జిల్లా లింగాలఘణపురం మండలంలోని వడ్డిచర్ల గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, సరుకుల నిల్వ గది, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఆయా ఆరోగ్య పరిస్థితిపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. కంటి చూపు సరిగా కనిపిస్తుందా అని అడిగి తెలుసుకోగా ‘బాగానే కనిపిస్తున్నాయి సార్’ అని ఆమె తెలిపారు.

- మన చౌరాస్తా, లింగాలఘణపురం






# ఓట్ల పరిరక్షణే ధ్యేయం

- ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, టీపీసీసీ ఇన్‌చార్జ్ సచిన్ సావంత్
- జనగామలో ఇండియా కూటమి భారీ ర్యాలీ



**జనగామ, మన చౌరాస్తా :** దేశంలో ప్రజాస్వామ్యాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని ఇండియా కూటమి (INDIA Alliance) నాయకులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా చేపట్టిన "Save Democracy Week - Vote Bachao, Desh Bachao" కార్యక్రమంలో భాగంగా మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రదర్శన స్థానిక జనగామ రైల్వే స్టేషన్ వద్ద ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా సాగుతూ బస్టాండ్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ఉత్సాహంగా సాగింది. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లి జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, టీపీసీసీ ఇన్‌చార్జ్ సచిన్ సావంత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు వెన్నెముక వంటిదని, ప్రతి అర్హులైన పౌరుడి ఓటు భద్రంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఓట్ల చోరీకి పాల్పడుతోందని సచిన్ సావంత్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఓటర్ల జాబితాల రూపకల్పన, ఓటర్ల తొలగింపు, డూప్లికేట్ ఓట్లు, చెల్లని చిరునామాలు వంటి అక్రమాల ద్వారా ఎన్నికల ప్రక్రియను నీరుగారుస్తున్నారని విమర్శించారు. ప్రజల ఓట్లను దొంగిలించే ప్రభుత్వంగా మోదీ ప్రభుత్వం మారిందని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ అంశాన్ని ముందుగానే గుర్తించి దేశ ప్రజలకు విడమరిచి చెప్పారని, ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న అవకతవకలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ఓటర్ల జాబితాలపై ప్రజలకు స్పష్టత నివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ, సీపీఐ నేత సాయన్న మాట్లాడుతూ.. దేశంలో జరుగుతున్న ఓటు చోరీ ఆరోపణలపై బీజేపీ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్న వారు, ఇందుకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (CEC) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సీఈసీ చేసిన తప్పిదాల వల్ల అమాయక ప్రజల ఓట్లు పోతున్నాయని, రానున్న రోజుల్లో ఇండియా కూటమి పాలనలోనే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ భారీ ర్యాలీలో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, టీజేఎస్, సమాజ్‌వాదీ పార్టీల నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వైటీడీఏ మెంబర్ డా. లక్ష్మీనారాయణ నాయక్, ఎస్ఎస్ఏ రాష్ట్ర చైర్మన్ గంప వేణుగోపాల్, స్టేషన్ ఘనపూర్ ఇన్‌చార్జ్ దుద్దిళ్ల శ్రీనుబాబు, జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, కొత్త కరుణాకర్ రెడ్డి, నూకల బాల్‌రెడ్డి, కీసర దిలీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, SC సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల మల్లేష్, నాయకులు బడికే ఇందిరా, మాజిద్ అప్సర్, కిసాన్ సెల్ పిన్నింటి నారాయణరెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు జాయా మల్లేష్, పట్టణ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, అంబటి కిషోర్, మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, యాదగిరి, మసూద్, మనోహర్, భిక్షపతి, శిరీష్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఐలయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శులు సిద్ధారెడ్డి, భాస్కర్, మేడ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే సీపీఐ(ఎం) నాయకులు మోకు కనకారెడ్డి, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బోట్ల శేఖర్, సింగారపు రమేష్, జోగు ప్రకాష్, బూడిద గోపి, సుంచు విజయేందర్, రమేష్, అజరుద్దీన్, నరేంద్ర మరియు సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజు సాంబయ్య, కళింగ రాజు, జీడి సోమయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








## కౌసల్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లా

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణ కేంద్రానికి చెందిన భోగ కైలాసం, భాస్కర్ తల్లి కౌసల్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం అక్కడికి చేరుకొని కౌసల్య మృతదేహనికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి మృతురాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## గౌరవెల్లి ప్రాజెక్టుపై రాజకీయాలు ఇంకెన్నాళ్లు?

**రైతులారా.. బీజేపీ మహా పాదయాత్రకు తరలిరండి**

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** గౌరవెల్లి ప్రాజెక్టును రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ 20 ఏళ్లుగా రైతులను మోసం చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షుడు రామోజీ శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 8న ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం నుంచి కొత్తకొండ దేవాలయం వరకు నిర్వహించే మహా పాదయాత్రకు రైతులు పార్టీలకతీతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. మంగళవారం ముల్కనూర్‌లో నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గౌరవెల్లి ప్రాజెక్టుకు పునాది పడిందని, రెండు దశాబ్దాలుగా ప్రాజెక్టు పూర్తి కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని హామీలకే పరిమితం చేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా కాలువల తవ్వకానికి నిధులు విడుదల చేస్తూ ప్రాజెక్టు పూర్తిపై ప్రకటనలు చేయడం తప్ప పనులు పూర్తి చేయడం లేదని ఆరోపించారు. గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో రాజకీయ నాయకుల స్వార్థమా.. రైతుల ప్రయోజనమా అనేది రైతాంగం గమనిస్తోందన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు దొంగల కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, పైడిపల్లి పృథ్వీ రాజ్, దొంగల వేణు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గిరబోయిన అరుణ, నాయకులు లక్కిరెడ్డి మల్లారెడ్డి, బొల్లంపల్లి శ్యామ్, దొంగల రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్యకు రూ.2 లక్షల ఎల్వోసీ అందజేత



**పాలకుర్తి, మన చౌరాస్తా :** అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పెద్దవంగర మండలం ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన సౌమ్యకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. బాధితురాలు సౌమ్య త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు
# పౌష్టికాహారం అందించాలి

- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని వడ్డీచర్ల గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, మధ్యాహ్న భోజనం సరుకుల నిల్వ గది, మరుగుదొడ్లు మరియు పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు సాధారణ దుస్తుల్లో ఉండటాన్ని గమనించి, అందరికీ క్రమం తప్పకుండా ఏకరూప దుస్తులు (యూనిఫాం) ధరించి వచ్చేలా చూడాలని సూచించారు. పాఠశాలలో సరిపడా బెంచీలు లేకపోవడాన్ని గుర్తించి, వెంటనే 15 బెంచీలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పాడైపోయిన తలుపులు, కిటికీల మరమ్మతులకు అవసరమైన నిధుల ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, ఖాళీ గదులను శుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. పరిశీలన సమయంలో అక్కడ పనిచేస్తున్న ఆయాను కూడా కలెక్టర్ పలకరించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హెచ్ఎం సరిత, పంచాయతీ సెక్రటరీ రమ్య, సర్పంచ్ సీహెచ్. కార్తీక్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.





## బహుజనులకు రక్షణ కవచం భారత రాజ్యాంగం

**ముల్కనూర్, మన చౌరాస్తా :** హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక సమావేశం మంగళవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని విద్యాభారతి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. భారత రాజ్యాంగంపై జరుగుతున్న దాడులు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధానాలు, ఎన్నికల ప్రక్రియలో అక్రమాలపై సమావేశంలో చర్చించారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ చైతన్య సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో చైతన్య వేదిక కమిటీలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. భీమదేవరపల్లి మండల కమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. సమావేశానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అధ్యక్షత వహించగా, కేడం లింగమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, సమన్వయకర్తలు మేకల వీరన్న యాదవ్, డ్యాగల సారయ్య పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఆదరి రవీందర్, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గాదపాక రవీందర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొందూరి ఎల్లయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఖండే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వ్యాపారాలకు
## ఇక స్వస్తి..!

- **సంజయ్‌నగర్ మోడల్ మార్కెట్‌కు వీధి వ్యాపారుల తరలింపు**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణాన్ని సుందరంగా, ట్రాఫిక్ ఇబ్బందులు లేని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ కీలక చర్యలు ప్రారంభించింది. పట్టణంలోని ప్రధాన రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్వహిస్తున్న వీధి వ్యాపారాలను సంజయ్‌నగర్‌లో రూ. 7 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆధునిక మోడల్ మార్కెట్‌కు దశలవారీగా తరలించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు. ఈ మోడల్ మార్కెట్‌లో కూరగాయల కోసం 50 షాపులు, నాన్‌వెజ్ కోసం 65 షాపులతో పాటు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి సకల మౌలిక వసతులను కల్పించినట్టు తెలిపారు. షాపుల కేటాయింపు కోసం అర్హులైన వీధి వ్యాపారుల నుంచి అక్టోబర్ 7 నుండి 10 వరకు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వ్యాపారుల జీవనోపాధికి ఎలాంటి భంగం కలగకుండా, ప్రజలకు మెరుగైన రాకపోకలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని, వ్యాపారులందరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.



## అభివృద్ధికి ఆకర్శితులైన వస్తున్నరు

- **ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**దేవరుప్పల, మన చౌరాస్తా :** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న ప్రజాపాలన, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పేర్కొన్నారు. దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండాలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మూడ చందన దేవేందర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యుడు భూక్య బికినీతో పాటు ముఖ్య నాయకులు భూక్య శ్రీనివాస్, భూక్య సోమ్లా, బానోత్ శ్రీనివాస్, మూడ మహేష్, మూడ మనోజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధర్మగడ్డ తండాలోని పలు సమస్యలపై నాయకులు అందజేసిన వినతిపత్రంపై స్పందించిన ఎమ్మెల్యే.. తండాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్, కాంగ్రెస్ నాయకులు నల్ల యాదగిరి, పంగ ఐలయ్య, కున్సోత్ లక్ష్మణ్, మూడ జగురామ్, పంగ వెంకన్న, కాసర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌ను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**భువనగిరి, మన చౌరాస్తా :** భువనగిరికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం పరామర్శించారు. ఇటీవల శ్రీనివాస్‌కు మోకాలి శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న ఆయన, భువనగిరిలోని శ్రీనివాస్ స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు ధైర్యం చెప్పారు.



## స్నేహితుడి వర్ధంతి సందర్భంగా అన్నదానం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** స్నేహం అంటే కేవలం కలిసి తిరగడం మాత్రమే కాదు, మరణించిన మిత్రుడి జ్ఞాపకాలను సమాజ సేవలో సజీవంగా ఉంచడమేనని పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన యువకులు నిరూపించారు. గ్రామానికి చెందిన ఎదునూరి రాజేష్ అకాల మరణం చెంది ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని స్నేహితులు ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని చేపట్టారు. రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం, ఆయన జ్ఞాపకార్థం 'అమ్మ ఫౌండేషన్' అనాథ ఆశ్రమాన్ని సందర్శించారు. అక్కడి పిల్లలకు హృదయపూర్వకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి, స్వయంగా వడ్డించి వారితో సమయం గడిపారు. రాజేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రాణస్నేహితులు మాచర్ల సునీల్, దుస్సా హరీష్, లోంక శివమణి, పడాల నరేష్, పొన్నం వెంకటేష్, దుస్సా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# ఓట్ల చోరీపై కలెక్టరేట్ వద్ద భారీ నిరసన

## ▪ సీఈసీ బర్తరఫ్‌కు డిమాండ్

**భువనగిరి, మన చౌరాస్తా :** ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "సేవ్ డెమోక్రసీ వీక్" కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, వామపక్షాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని నిరసనకారులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (CEC) జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దెత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సీపీఐ, సీపీఎం మరియు కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఎన్నికల నిర్వహణపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.



# అన్న పూర్ణ రైస్ మిల్లు కు సీల్

**పాలకుర్తి, మన చౌరాస్తా :** రైస్ మిల్లు ల్లో అక్రమాలు జరిగితే.. మిల్లర్ ల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడమే గాక,మిల్లు ను మిల్లర్ కు చెందిన ఆస్తులను రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా ఆదేశాలు ఉన్నాయని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.మంగళ వారం నాడు ఆయన పాలకుర్తి లో



మాట్లాడుతూ.. వావిలాల లో అన్నపూర్ణ రైస్ మిల్లు లో అక్రమాలు వెలుగు చూసిన నేపథ్యం లో.. మిల్లులో ఉన్న నిల్వల ను స్వాధీనం చేసుకోవడానికి 6 ఏ కేసు నమోదు చేసి,మిల్లు ను సీజ్ చేసినట్టు రఘునందన్ వివరించారు.మిల్లు పై తదుపరి చర్యల కోసం కలెక్టర్ కు నివేదిక సమర్పించనున్నట్టు డి టి మాచన రఘునందన్ తెలిపారు.

# ప్రతి ఒక్కరికీ బీమా తీసుకోవాలి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో ఇటీవల కరెంట్ షాక్ తో పొర్ల మల్లయ్య మృతి చెందడంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు పొర్ల మల్లయ్య కుటుంబానికి ఆరు లక్షల 72 వేల చెక్కును సిఐ భరత్ సుమన్ చేతుల మీదుగా అందజేశారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బీమా తప్పనిసరిగా చేసుకోవాలి, బీమా ఉంటేనే కుటుంబానికి ధీమాగా ఉంటుందని సిఐ అన్నారు, దుబారా ఖర్చులు తగ్గించుకొని ప్రతి ఒక్కరు బీమా చేసుకుంటే, అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు, కుటుంబానికి బీమా భరోసా కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో, వరంగల్ బ్రాంచ్ మేనేజర్, వినయ్ గౌడ్, శ్రీరామ్ ఏజెంట్ గజ్జి రాజు, సర్పంచ్ చింతకింది అనిత పాల్గొన్నారు.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**